# బీసీ బంద్ కు పూర్తి మద్దతు-

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ని యోజక వర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17,( ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు కోసం బీసీ జేయేసీ తలపెట్టిన నేటి బంద్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ దిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెం బ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. బీ సీ బందులో అన్ని వర్గాల ప్రజ లు హాజరై తమ సంఘీభావం తెలపాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల విష యంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ బంద్ లో బీసీలు, ప్రజలు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చే యాలని కోరారు.






శనివారం 18-10-2025 | పేజీలు: 16

# సింగరేణి కార్మికులకు శుభవార్త



- ఒక్కో కార్మికుడికి లక్ష మూడు వేల రూపాయల దీపావళి బోనస్ చెల్లింపు
- దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

7లో





## వైద్యుల సలహా మేరకే మందు లను, టాబ్లెట్లను వాడాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఎలాంటి అస్వస్థత కైన వైద్యు ల వద్ద చికిత్స ఉత్తమం
- మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దు
- మారుమూల గ్రామాల ఆదివా సీల కై మెగా మెడికల్ క్యాంపు
- ఇచ్చోడ మండలం మేడిగూడ లో ఉచిత వైద్య శిబిరం
- పాల్గొన్న 250 మంది మారు మూల ఆదివాసీ గిరిజనులు
- జనరల్ మెడిసిన్, యూరాల జీ, గైనకాలజీ, ఆప్తమాలజీ,
- డెంటల్, చర్మ వ్యాధుల, పీడి యాట్రిషన్, ఆర్థోపెడిక్‌లలో నిష్ణాతులైన వైద్య బృందంచే చికిత్స
- స్కూలు విద్యార్థులకు ప్రజలకు కంటి పరీక్షలు
- 25 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు అందేలా చర్యలు
- యువతకు, ప్రజలకు గంజా యి, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియ మాలపై అవగాహన

10లో

## విద్యార్థులలో ఇంగ్లీష్ బేసిక్ లెర్నింగ్ సామర్థ్యాలను పెంపొందించే దిశగా మరింత కృషి చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** విద్యార్థులలో ఇంగ్లీష్ బేసి లె ర్నింగ్ సామర్థ్యాలను పెంపొం దించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శించా రు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా శు క్రవారం నార్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రో గ్రామ్ పై ప్రధానోపాధ్యాయుల తో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఇంగ్లీష్ బేసిక్ లెర్నింగ్ సామ ర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. పాఠ శాల స్థాయిలో విద్యార్థుల ఉ చ్చారణ, రీడింగ్, రైటింగ్ స్కి ల్స్‌ను మెరుగుపరచడంలో కొ త్త బోధనా పద్ధతులను అను సరించాలన్నారు. విద్యార్థుల లో ఇంగ్లీష్ పై భయాన్ని తొల గించి, సులభమైన బోధన వి ధానాలతో వారిని ప్రోత్సహిం చాలని అన్నారు. ఈ సమా వేశంలో సంబంధిత అధికా రులు, ఆయా పాఠశాలల ప్ర ధా నోపాధ్యాయులు, తదిత రులు పాల్గొన్నారు.

# రాబోయే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా....




**మంచిర్యాల ,17,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణం బెల్లంపల్లి చౌరస్తాలోని న్యూ ఇండియా కూలర్స్ ఆవరణలో " రవి కిరణాలు" ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం షార్ట్ ఫిలిమ్స్ కాంటెస్ట్ పోస్టర్ విడుదల చేశారు . ఉభయ తెలంగాణ, ఆంధ్ర తెలుగు రాష్ట్రాలలో షార్ట్ ఫిలిమ్స్ నిర్మించి వివిధ శాఖలలో ప్రతిభ కనబరిచిన ప్రతిభవంతులకు అవార్డ్స్ ప్రధానోత్సవం రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా 28,డిసెంబర్ ,2025 నాడు ప్రధానం జరుగుతుందని నిర్వహాకులు తెలిపారు . ఇందులో పాల్గొనదలచిన వారు 10,డిసెంబర్ , 2025 లోపు తమరి ఎంట్రీస్ (బెస్ట్ షార్ట్ ఫిలిం, బెస్ట్ డిఓపి, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఎడిటర్,బెస్ట్ పెర్ఫార్మెన్స్ మెయిల్ అండ్ ఫిమేల్, బెస్ట్ కామెడీయన్) లకు పంపించగలరాణి, అందరూ అర్హులే అని , ఎంట్రీ ఫ్లీజ్ 300 మాత్రమే అని, నిడివికి ఏ విధమైన ఆంక్షలు లేవని నిర్వాహకులు ప్రభు కిరణ్ తెలిపారు. అలాగే అతిధులుగా హాజరు అయిన కంకణాల సత్యనారాయణ మాట్లాడుతూ, కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటుకోవడానికి ఇది ఒక మంచి వేదికగా అందరూ గుర్తించి సకాలంలో ఎంట్రీలను పంపి ఈ అవార్డులను గెలుచుకోవాలన్నరు. అలాగే మరో ముఖ్యఅతిథి ఆయన అమేజింగ్ స్టార్ అశోక్ వేముల మాట్లాడుతూ, నిర్వాహకులు కళాకారులను ప్రోత్సహించడం కోసం ఇలాంటి వేదికలను పెట్టి కళాకారులను ప్రోత్సహించడం అనేది చాలా గొప్ప విషయమని , ఈ అవకాశాన్ని మన ప్రాంత కళాకారులే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రల కళాకారులందరూ కూడా ఈ వేదికను పంచుకోవాలని, వారి ప్రతిభను ప్రపంచానికి చాటుకునేలాగా ఉపయోగపడుతుందని, దానికోసం మీరు ప్రదర్శించిన మీ కళా ప్రతిభను ఎంట్రీల ద్వారా పంపించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభు కిరణ్, కంకణాల సత్యనారాయణ గారు, అశోకు వేముల అమేజింగ్ స్టార్, మణిదీపక్ మరియు బీసీ సంఘాల నాయకులు గజ్జెల్లి వెంకన్న ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కుట్రలు

- సాక్షి పై కక్ష సాధింపు మీడియా గొంతు నొక్కడమే
- టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్
- జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన



**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** సాక్షి దినపత్రిక పై పదేపదే నోటీసులు ఇస్తూ కక్ష సాధింపు చర్య అంటే మీడియా గొంతు నొక్కడమే అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో సాక్షి దినపత్రిక ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యకు నిరసిస్తూ శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తూ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సిగ్గుచేటు అన్నారు. మీడియా స్వేచ్ఛ హరించే విధంగా ప్రభుత్వం పాల్పడడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు. వార్తలు రాస్తే భయపెట్టడం కలం పై జులుమేనని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సాక్షి దినపత్రిక పై కొనసాగుతున్న కక్షపు చర్య మానుకొని, సాక్షి దినపత్రిక యాజమాన్యంపై, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతకముందు సీనియర్ జర్నలిస్ట్ రావుల శంకర్ మాట్లాడుతూ నకిలీ మద్యం పై వార్తలు ప్రచురించిన సాక్షి దినపత్రిక పై కూటమి ప్రభుత్వం కుట్రలు చేయడం పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించడమే అన్నారు. కక్షపు చర్య మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు హనమయ్య, పాత్రికేయులు సురేష్ చారి , శ్రీధర్, రాధాకృష్ణ చారి, జానకిరామ్, ఆశిష్, గిరిజ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాస్తారోకో.



**జన్నారం,అక్టోబర్17(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి 'ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రధాన రహదారి పై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం కు మధ్య వారదిగా ఎంతో క్రియాశీల పాత్ర పోషిస్తున్న జర్నలిస్ట్ లను కక్ష పూరితంగా వ్యవరించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ పై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాజుల లింగన్న గౌడ్, స్థానిక జర్నలిస్ట్ లు కందుల రమేష్, అమరగొండ సతీష్, కాంతయ్య, కొత్త వేణు గోపాల్ గుప్తా, మేడ మురళి,ముస్తఫా,గౌనె సత్యం, శివరామకృష్ణ, జీవీపీ రాజు, నిమిషా కవి రాజు, అజ్మత్,ఐలవేణి నర్సయ్య,మల్లేష్, కస్తూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు గంగన్న యాదవ్, మహేంద్ర సంఘ%శీ% నాయకులు కోడి జుట్టు రాజన్న తదితరులు పాల్గొన్నారు.




# సమ్మె 36వ రోజులు ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం....

వాంకిడి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గిరిజన హాస్టల్స్ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కొనసాగుతున్న సమ్మె 36వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, టైం స్కేల్ వేతనాలు ఇవ్వాలని, లేనియెడల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, వారసత్వ ఉద్యోగాలు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో భాధ్యతగా ఉండాలని

- సింగరేణి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ
- ఎస్టిపిపి సందర్శించిన సింగరేణి జిఎం సెక్యూరిటీ

**మంచిర్యాల ,17,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో భాధ్యతగా ఉండాలని, భద్రతా పరంగా ఏమైనా సమస్యలు ఉంటె పై అధికారులకి తెలియజేయలని సింగరేణి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ అన్నారు . సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం సింగరేణి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు స్వాగతం పలికారు. ఈ సందర్శనలో భాగంగా జిఎం (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ ప్లాంట్ లోపల ఉన్న సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేశారు . అలాగే మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని, ఏరియా స్టోర్స్ ను తనిఖీ చేసి సీసీ కెమెరాలను పరిశీలించారు .అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి జిఎం సెక్యూరిటీ మాట్లాడుతూ, ప్లాంటులో నిఘా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను ఇచ్చారు. మూడో యూనిట్ కి సంబంధించిన గ్రౌండ్ పనులు జరుగుతున్నాయనీ, వాటికి సంబంధించిన సామాగ్రి లోడింగ్, అన్లోడింగ్ వంటివి సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మరికొన్ని సెక్యూరిటీ పోస్టులను అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు , ఏజీఎం(పిసిఎస్) , చీఫ్(ఓఎం) మదన్మోహన్ , అసిస్టెంట్ కమాన్డంట్ సుధేష్ జఖాహర్ , ఎస్వో టు ఈడి కే వెంకటయ్య , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం సత్యనారాయణరెడ్డి లు పాల్గొన్నారు.



# జాతి సమైక్యతకు ప్రతీక షోయబుల్లా ఖాన్

✦ మంచిర్యాలలో షోయబుల్లా జయంతి ఉత్సవం



మంచిర్యాల ,17,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): జాతి సమైక్యతకు ప్రతీక షోయబుల్లా ఖాన్ అని వివిధ సంఘాల నాయకులు కొనియాడారు . మంచిర్యాలలో శుక్రవారం షోయబుల్లా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . నాయకులు మాట్లాడుతూ, నిజాంను ఎదిరించిన వీర తెలంగాణ పోరాటయోధుడు షోయబుల్లాఖాన్ వారసత్వాన్ని నేటి తెలంగాణ ప్రజలు కొనసాగించాలన్నారు . మంచిర్యాల లో జరిగిన షోయబుల్లా ఖాన్ 105వ జయంతి సంబరాలలో నాయకులు పాల్గొని ప్రసంగించారు. వీర తెలంగాణ పోరాటంలో భాగంగా తెలంగాణ బిడ్డలు మతాలకతీతంగా నిజాం నిరంకుశత్వానికి, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా ఐక్యతతో ఉద్యమించారని తెలిపారు. ఇమ్రోజ్ పత్రిక సంపాదకుడైన షోయబుల్లాఖాన్ నిజాం ప్రభుత్వ దారుణాలను ప్రజలకు వివరించి, వీర తెలంగాణా పోరాటానికి అండగా నిలిచాడని తెలిపారు. షోయబుల్లాఖాన్ నిజాలు తెలపడాన్ని సహించలేని నిజాం బంటులు అర్ధరాత్రి మాటువేసి ఆయన్ని దారుణంగా హతమార్చారన్నారు. వీర తెలంగాణ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరించే వాళ్ళు షోయబుల్లాఖాన్ చరిత్ర తెలుసుకోవాలని వారు అన్నారు . నిజాం నడిపిన మత రాజకీయాలను తిరస్కరించిన షోయబుల్లా ఖాన్, తెలంగాణ బిడ్డల వైపు నిలిచి మతాలు వేరైనా ప్రజల గోస ఒకటేనని ప్రకటించాడన్నారు. తన ప్రాణత్యాగంతో కొత్త చరిత్రను సృష్టించి తెలంగాణ గర్వించదగ్గ బిడ్డగా షోయబుల్లా నిలిచాడని అన్నారు. వీర తెలంగాణ యోధులు షోయబుల్లా, చాకలి ఐలమ్మల పోరాట స్ఫూర్తి ప్రజలకు జాతి సమైక్యతను బోధిస్తున్నదని, మత రాజకీయాలను తిరస్కరించి, అసలు సమస్యలపై నికరంగా పోరాడాలని తెలుపుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సింగరేణి ఐక్యవేదిక నాయకులు కైలాసం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచన్న, మాడిశెట్టి సత్యనారాయణ, ఎండి రబ్బాని, పొనగంటి ఏసేపు, మాడిశెట్టి కుమారస్వామి, ఎండి షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీల బంద్ కు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మద్దతు



మంచిర్యాల ,17,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): తెలంగాణ బీసీ ల బంద్ కు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు మద్దతు ప్రకటించారు .మంచిర్యాల జిల్లా కేంద్రం లో శుక్రవారం జరిగిన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సమావేశం లో నేడు రాష్ట్ర బీసీ సంఘాల జాక్ ఇచ్చిన తెలంగాణ బీసీ ల బంద్ కు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హై కోర్టు ఈ నెల 9 న స్టే విధించడం , అదేవిధంగా 17 న సుప్రీం కోర్టులో కూడా రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ పిటిషన్ ను కూడా కొట్టివేయడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు . రాష్ట్రం లో 56 శాతం గా ఉన్న బీసీ లకు విద్యా, ఉద్యోగ , స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో 42 శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు .నేటి బంద్ లో మంచిర్యాల జిల్లా లోని వర్తక , వాణిజ్య రంగాలు ఆర్టీసీ , ఆటో లు , ప్రైవేట్ విద్యా సంస్థలు, హోటల్లు , సబండ వర్గాలు భారీగా పాల్గొని తెలంగాణ బీసీ ల బంద్ ను జయప్రదం చేయాలని ఈ సమావేశం అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జి రాజిరెడ్డి , గోపతి లక్ష్మణ్ , చుంచు పోషన్న , మంచాల రామయ్య , కోట భూమయ్య, సుద్దం బ్రహ్మాచారి , చుక్క రాజయ్య , జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# గురువుగా మారే అవకాశం నిరుద్యోగులకు శుభవార్త

✦ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం




ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ బెండర సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి గణితశాస్త్ర విభాగంలో ఒక అతిథి అధ్యాపకుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం మీడియా ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. కనకయ్య పేర్కొన్నారు.దరఖాస్తుదారులు ఎస్సి,ఎస్టీ వర్గాలకు కనీసం 50 శాతం, ఇతర వర్గాలకు 55 శాతం మార్కులు గ్రాడ్యుయేషన్లో పొందిన వారు అర్హులని తెలిపారు.పిఎచ్డి,నెట్,సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఆసక్తికరమైన అభ్యర్థులు అక్టోబర్ 21, 2025 (గురువారం) సాయంత్రం 4 గంటల లోపు స్వయంగా కళాశాలకు వచ్చి హాజరై దరఖాస్తులు సమర్పించుకోవచ్చని ప్రిన్సిపాల్ అన్నారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇదొక్క సువర్ణావకాశం అని ఆయన చెప్పారు.అర్హులైన వారు అధ్యాపకులుగా నిలవాలని ఆకాంక్షించారు.



# నేటి బందుకు తెలంగాణ గంగపుత్ర సంఘం సంపూర్ణ మద్దతు

మంచిర్యాల ,17,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): నేటి బందుకు తెలంగాణ గంగపుత్ర సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించారు .మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నెన్నెల నర్సయ్య మాట్లాడుతూ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేటి రాష్ట్ర వ్యాప్తంగా బందుకు సంపూర్ణ మద్దతు అని, బీసీ లకు విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన లో భాగంగా నిర్వహించే బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘ అధ్యక్షులు దిటి మల్లయ్య ఆదేశాల మేరకు మద్దతు ప్రకటిస్తున్నామని, ఏబిసిడిఈ వర్గీకరణతో కూడిన వర్గీకరణలతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల కొరకు అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని, ప్రకటించడానికి సహకరిస్తూనే రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది ఎవరని ప్రశ్నిస్తున్నామన్నారు .ఇప్పటికైనా అన్ని పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని ఈ రిజర్వేషన్ల సాధనకై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ఏబిసిడిఈ వర్గీకరణతో స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమంలో మా వంతుహ పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపురం భీమ్ సేన్ , ఆరెందుల శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, గాండ్ల రాజ్ కుమార్, ఇందారపు శివ ,బోరే శ్రీనివాస్ లు పాల్గొన్నారు .

# బందులో సబ్బండ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

మంచిర్యాల ,17,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): బిసి రిజర్వేషన్లు సాధన కోసం నేడు జరుగబొయ్యే బంద్ లో సబ్బండ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని అగ్రవర్ణాలలకు బుద్ది చెప్పే విధంగా అగ్రవర్ణాల కండ్లు బైర్లు కమ్మే విధంగా బంద్ పాటించాలని పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ పిలుపు నిచ్చారు .నేటి ఈ బంద్ కు విద్య,వ్యాపార, వాణిజ్య సంస్థలు అన్ని కూడా స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు సాగాలని కోరారు .బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం జరిగే బంద్ కు పటేల్ విద్యార్థి యువజన సంఘం పూర్తి మద్దతు అని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉపాధి,రాజకీయ రంగాలలో వెంటనే కల్పించాలని, మున్నూరుకాపు పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు, జనాభాలో 50 శాతం కు పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మామిడి వినోద్ పటేల్, వినయ్ పటేల్, శ్రీకాంత్ పటేల్, విశాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.





# సాలెగూడలో కుంరం భీం వర్ధంతి

**కాసిపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి ):** కుంరం భీం 85వ వర్ధంతి వేడుకల ను కాసిపేట మండలంలోని సాలెగూడ గ్రామంలో శుక్రవారం సాలెగూడ ఆదివాసీ యూత్ కమిటీ ఆద్వర్యం లో నిర్వహించారు భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు కుంరం భీం ను ఆదర్శంగా తీసుకుని నేటి ఆదివాసి యువత చదువు ఆటలు ఉద్యోగాల లో ముందు ఉండాలని భీం స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ యూత్ కమిటీ అధ్యక్షులు సిడం గణపతి ప్రధాన కార్యదర్శి పెందూర్ ప్రభాకర్ ఉపాధ్యక్షులు ఉయిక మోతీరాం గౌరవ అధ్యక్షులు మడవి మాణిక్ రావ్ కార్యదర్శి మడవి శేఖర్ కుడ్మేత జైతూ గ్రామ పటేల్ సీతారాం జల్లు రంభ గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజలు ఐక్యతతో శాంతి మార్గంలో నడవాలి...

- కల్వరీ చర్చ్ పాస్టర్ ప్రవీణ్ ✦ముగిసిన ఉపవాస దీక్షల ముగింపు సభ
- వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చిన క్రైస్తవుల

**కాసిపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** ప్రజలు ఐక్యతతో శాంతి మార్గంలో నడవాలనీ ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు ప్రముఖ కల్వరీ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ చేపట్టిన 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు సభ గురువారం రాత్రి అట్టహాసంగా ముగిసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీగా క్రైస్తవులు తరలి వచ్చారు. ఉపవాస దీక్ష ముగించి పాస్టర్ ప్రవీణ్ ప్రసంగించారు. ప్రసంగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ లక్షలాదిగా వచ్చిన క్రైస్తవులను ఆశీర్వదించారు. దేశ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు.

**దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమే: సిస్టర్ షారోన్**

దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమేనని,ఎటువంటి ద్వేశాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సిస్టర్ షారోన్ పేర్కొన్నారు. మంచి మార్గాలే మనగడకు పునాదన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటమే బలమని, దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమేనని, దీని కోసమే అందరూ ఐక్యంగా ఉంటూ పరులకు సేవ చేయాలన్నారు. ముగింపు సభకు జనాలు అధిక సంఖ్యలో తరలిరావడంతో భారీగా పోలీసులను మోహరించి బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.



# దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు లభించాలనే పోరాడుతున్నాము

- బిసిల బందుకు సింగరేణి కాలరీస్ బీసీ,ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దత్తు
- అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏ నాగేశ్వర్ రావు ,ఎన్ రమేష్



**మంచిర్యాల ,17,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున నేటు జరుగనున్న తెలంగాణ బీసీ ల బంద్ కు తమ పూర్తీ మద్దత్తు ప్రకటిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు అమీరి శెట్టి నాగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్ లు తెలిపారు .ఈ విషయమ పై సింగరేణి వ్యాప్తంగా ఉన్న ప్రతీ గని , డిపార్ట్‌మెంట్ హెడ్ లకు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలనే డిమాండ్‌తో అక్టోబర్ 18న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంఘీభావం తెలుపుతూ మెమోరాండంలను ఇస్తామని తెలిపారు . దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు లభించాలనే ధ్యేయంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ సంఘాలు నిరంతరం పోరాటం చేస్తున్నమని ,ఈ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ జీవో నంబర్ 9 ను విడుదల చేసిందన్నారు .అయితే, ఈ రిజర్వేషన్ పెంపును వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టుల్లో పిటిషన్లు వేయడం ద్వారా బీసీ వర్గాల హక్కులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు .రాష్ట్ర జనాభాలో 60 శాతం కు పైగా ఉన్న బీసీ వర్గాలను కేవలం 5 శాతం కు తక్కువ శాతం ఉన్న వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా అనగ తొక్కలనే ఉద్దేశం దురదృష్టకరం, బాధాకారమన్నారు .ఈ నేపథ్యంలో జరుగుతున్న నేటి రాష్ట్ర బంద్ మన బీసీ వర్గాల ఆత్మ గౌరవంతో పాటు దామాషా పద్ధతి న రాజ్యాంగ పదవులు సాధించడం,భవిష్యత్తులో బిసి ల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలడం కొరకు జరుగుతోందని, అందువల్ల సింగరేణిలోని బిసి ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరుతున్నామన్నారు. జి.ఓ 9 ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రం రాజ్యాంగ పరమైన ఆమోదం తెలిపాలని, బీసీ వర్గాల హక్కులను అడ్డుకుంటున్న కేసులను న్యాయ పరంగా రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత తీసుకొని చేధించాలని, అన్ని రంగాల్లో బీసీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని మా ప్రధాన డిమాండ్లని అన్నారు .

# నేడు సింగరేణి కార్మికులకు దీపావళి [పిఎల్ఆర్ ] బోనస్

- ఉత్తర్యులను జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

**మంచిర్యాల ,17,అక్టోబర్ (పజజ్యోతి ):** సింగరేణి కార్మికులకు నేడు దీపావళి ( పిఎల్ఆర్ ) బోనస్ ను సింగరేణి యాజమాన్యం చెల్లించనున్నది. ఈ మేరకు శుక్రవారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసింది. ఒక్కో కార్మికునికి 1 లక్ష 3 వేలను చెల్లించనున్నారు.గత ఏడాది 93,750 పిఎల్ఆర్ బోనస్ చెల్లించగా, ఈ సంవత్సరం అదనంగా 9 వేల 250 లను అధికంగా సాధించడం జరిగింది. జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా యజమాన్యాలపై ఒత్తిడి చేసి ఈ ఘనమైన ఒప్పందాన్ని సాధించారు . ప్రతి ఏడాది బొగ్గు గని కార్మికులకు చెల్లించే పిఎల్ఆర్ బోనస్ పై కోల్ ఇండియా యాజమాన్యం, కార్మిక జాతీయ కార్మిక సంఘాల మధ్య జెబీసీసీఐ లో గత నెల 25 న న్యూఢిల్లీ లో జరిగిన కోలిండియా స్థాయి సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఒక్కో కార్మికునికి 1 లక్ష 3 వేలను చెల్లించనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ పీఎల్ఆర్ బోనస్ ను కోల్ ఇండియాలోని బొగ్గు గని కార్మికులకు అక్కడ దసరా పండుగ సందర్భంగా చెల్లిస్తారు. సింగరేణిలో మాత్రం ప్రతి ఏడాది దీపావళి సందర్భంగా ఈ పిఎల్ఆర్ బోనస్ ను చెల్లించడం ఆనవాయితి. ఆ ప్రకారంగా నేడు అర్హత గల ప్రతి కార్మికుని ఖాతాలో 1 లక్ష 3 వేలను సింగరేణి యాజమాన్యం జమ చేయడం జరుగుతుంది. అయితే కంపెనీ నిబంధన ప్రకారం సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులు 240 మస్టర్స్ పూర్తి చేసి ఉండాలి, అదేవిధంగా అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులు 190 మాస్టర్లు పూర్తి చేసి ఉన్నవారికి పూర్తి ఒప్పంద మొత్తాన్ని చెల్లిస్తారు. అదేవిధంగా ఈ దీపావళి (పిఎల్ఆర్) బోనస్ అర్హత రావాలంటే బదిలీ పిల్లర్ కార్మికులు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ ట్రైనీలు, అలాగే 2024-25 లో పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత కార్మికులకు ఖచ్చితంగా 30 మష్టర్లు కచ్చితంగా పూర్తి చేసి ఉండాలని సంస్థ నిబంధనలో ఉన్నాయి. పిఎల్ఆర్ బోనస్ లు కేవలం కార్మికులకు మాత్రమే చెల్లిస్తారు, అధికారులకు చెల్లించడం జరగదు. కంపెనీలో పని చేస్తూ దొంగతనాన్ని పాల్పడడం, అమర్యాదగా ప్రవర్తించడం, అవినీతికి పాల్పడడం లాంటి కార్మికులకు ఈ దీపావళి బోనస్ వర్తించదు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం కార్మికులకు ఒక విజ్ఞప్తి చేస్తూ కార్మికులకు వస్తున్న ఈ మొత్తాన్ని ప్రభుత్వ సంరక్షణ సేవింగ్ పథకాల్లో పొదుపు చేసుకోవాలని వారి భవిష్యత్తుకు, వారి కుటుంబ భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని కోరింది.



# దేశంలో నరేంద్ర మోడీ ఒక్కరైనా బీసీ.... మిగితావాళ్ళ కాదా..!

- బీజేపీ సమాధానం చెప్పాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గోమాస ప్రకాష్



**మంచిర్యాల ,17,అక్టోబర్ (పజజ్యోతి ):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నదే కాక వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన సిపిఎం నాయకులపై,కార్యకర్తలపై పోలీసుల దమనకాండకు పాల్పడుతారా అని సిపిఎం జిల్లా కార్యదర్శి,గోమాస ప్రకాష్ ప్రశ్నించారు . పార్టీ కార్యాలయం లో అయన శుక్రవారం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే గవర్నర్ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా పక్కకు పెట్టిన పరిస్థితి అని, బీసీలు రాజ్యాంగ బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు రిజర్వేషన్లు అమలు జరిపి రాజ్యాంగ బద్ధమైన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చాయని, బీజేపీ పార్టీ దేశానికే బీసీని ప్రధానమంత్రి చేసిన ఘనత మాది అని చెప్పుకోవడం జరిగుతుందన్నారు .కానీ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధతకు నోచుకోకుండా అడ్డుకొని బీసీలకు అన్యాయం చేసిందన్నారు . బిజెపి పార్టీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని శు క్రవారం సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఛలో రాజ్ భవన్ కార్యక్రమంకు శాంతియుతంగా వెళ్లి గవర్నర్ కు వినతి పత్రం ఇవ్వాలనే ప్రయత్నం చేసిన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి,జ్యోతి,సాగర్, అబ్బాస్,రాష్ట్ర కమిటీ సభ్యులైన ఆశయ్య, రవీందర్ తో పాటు పార్టీ నాయకులను,కార్యకర్తలను గవర్నర్ ఆదేశాల మేరకు పోలీసులు అడ్డుకొని కొట్టి ఈడ్చుక పోయి పోలీసు వాహనాల్లో పడేయడం జరిగిందన్నారు . రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని అడగడమే నేరమైనట్లుగా బిజెపి గవర్నర్ వ్యవరించడం సరికాదని ,వెంటనే గవర్నర్ రాజీనామా చేసి వెళ్లాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు . మంచిర్యాల జిల్లా ప్రజలు బిజెపి దుర్మార్గమైన బీసీ వ్యతిరేక విధానాలను తృప్తి కొట్టడం కోసం నేడు జరుగు రాష్ట్ర బంద్ సందర్భంగా బిజెపి,మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పిలుపునిస్తూ అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు . ఈ సమావేశంలో సంకెరవి సిపిఎం జిల్లా కార్యదర్శి,గోమాస ప్రకాష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,నాయకులు పాయిరాల రాములు, గట్టు మహేందర్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**జైపూర్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏ. ఈ. కాంసాని లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పశువులకు గాలికుంటు వ్యాధికి టీకాలు తప్పనిసరి.





**లక్షెట్టిపేట అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** పశువులకు గాలికుంటు వ్యాధికి టీకాలు తప్పనిసరని పశువైద్యాధికారి యాకోబు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే నెల 14 వరకు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం 250 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి తెలిపారు. గాలికుంటు సోకిన పశువుల నోటి నుంచి చొంగకారడం, కాలి డెక్కలో పగుళ్లు ఏర్పడి నడవకపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం తదితర లక్షణాలు కనిస్తాయని అన్నారు. దూడలకు రెండునెలల వయసులోనే మొదటి టీకా వేయాలి తెలియజేశారు. నెల తర్వాత బూస్టర్ డోస్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. తర్వాత ఏటా ఒకసారి టీకా తప్పనిసరిగా వేయిస్తే వ్యాధి నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గంగామల్లు, సిబ్బంది ఎజాస్ అలీ పాల్గొన్నారు.

## ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**దండేపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యంతో చికిత్స పొందుచున్నందున వారి ఆరోగ్యం తొందరగా కుదుట పడాలని కోరుతూ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ గారి ఆదేశములతో శుక్రవారం కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గోత్ర నామాలతో శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించరు.

# సాక్షి దినపత్రిక పై దాడులు సరికాదు



**దండేపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఏపీలో సాక్షి దినపత్రిక పై అక్కడి ప్రభుత్వం దాడులు చేయడం సరికాదని దండేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బండి రవిగౌడ్,ఎడ్ల రాజన్న అన్నారు.ఈ మేరకు దండేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రోహిత్ దేశ్ పాండే కు వినతి పత్రం అందించారు. సాక్షిపై ఏపీ ప్రభుత్వం దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గోపతి శ్రీనివాస్ సభ్యులు వెంకటపతి, కుమారస్వామి, వెంకటేష్, సుబాష్, చందు, సత్యం పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీనే అడ్డు

**18 న సిపిఎం నిరసనలు**

**బీసీ జేఏసీ బంద్ లో బీజేపీ ఉన్నందున సిపిఎం స్వతంత్ర నిరసనలు**

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్**

**వాంకిడి, అక్టోబర్17( ప్రజా జ్యోతి ):** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ నే అసలు అడ్డు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ అన్నారు . సిపిఎం జిల్లా కార్యాలయంలో ఈ రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ . తెలంగాణాలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు బీజేపీ నే అసలు అడ్డం పడుతుందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పేట్టి అన్నీ రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి కేంద్రానికి పంపిస్తే దాన్ని ఆమోదించకుండా తొక్కి పెట్టిందన్నారు . పైగా రాష్ట్రంలో బీసీ బంద్ కు మద్దతు ఇస్తున్నది అన్నారు . బీసీ సంఘాల నేతలు బీజేపీ పై పోరాటం చేయాలనీ అన్నారు .బీజేపీ రెండు నాల్కల ధోరణిని ఎండగట్టాలని కోరారు . అందరు అనుకూలమే అన్నప్పుడు పార్లమెంట్ లో బిల్లు ఎందుకు ఆమోదించడంలేదు, తొమ్మిదవ సెడ్యూల్ ల్లో ఎందుకు చేర్చడం లేదు అని ప్రశ్నించారు. బీజేపీ అసలు రంగును తెలియ జేయడానికి 18 వ తేదీన సిపిఎం పార్టీ స్వతంత్రంగా నిరసన ర్యాలీ చేస్తుందన్నారు. ఈ ఆందోళనలో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోట. శ్రీనివాస్ జిల్లా కమిటి సబ్యులు రాజేందర్.గుడిసెల.కార్తీక్.కృష్ణమ చారి తదితరులు పాల్గొన్నారు .



# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, డి. సి. ఎం. ఎస్. -ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్నీ సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి "%ా%" అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారంతో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డి సి ఎం ఎస్, ఐ కె పి ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులతో హార్వెస్టర్ వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డాటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్ పి ఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు.

## కొరివి చల్మా లో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**దండపల్లి, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** మండలం కొరవి చల్మా గ్రామంలో గురువారం మాజీ ఉపసర్పంచ్ ముద్దసాని తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చింతల స్వామి, శనిగారపు శంకర్, కారుకూరు మల్లేష్,రాకేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






## బిసి బంద్‌ను విజయవంతం చేయాలి.

**దండేపల్లి,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 18 న నిర్వహించనున్న బిసి బంద్ ను విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గాండ్ల సత్యనారాయణ,జాబు సుగుణాకర్ ,కోశాధికారి చీట్ల శ్రీనివాస్ కోరారు. ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని తీర్మానం చేసి గవర్నర్ కు పంపి ఆరు నెలలు అయినా స్పందన లేదన్నారు. బిసి రిజర్వేషన్ పై హైకోర్టు స్టే ఇవ్వడం జరిగిందని,దానిని సుప్రీం కోర్టులో సవాల్ చేస్తే అక్కడ కూడా కొట్టివేయడం సరైంది కాదన్నారు.బిసిలకు రిజర్వేషన్ ఇవ్వడం ఏ పార్టీ లకు ఇష్టం లేదని విమర్శించారు. బిసి సబ్బండ వర్గాలు ఐక్యంగా ఉండి రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎల్లారం పోచమ్మ ను దర్శించిన దేవాపూర్ దండారి



**కాసిపేట అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ):** దేవాపూర్ గ్రామంలోని అచ్యుతరావు గూడెం దండారి గురువారం వెంకటాద్రి గుడిలో ప్రదర్శన అనంతరం నేన్నెల మండలంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లారం పోచమ్మ దేవుని సన్నిధిలో చేరుకొని పోచమ్మ ని దర్శించుకున్నారు రాత్రి అక్కడే బస చేసి శుక్రవారం దేవాపూర్ కి తిరిగి రావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాయిసిడం రాం దాస్ రాజ్ గోండు సేవ సమితి రాయి సెంటర్ ఉప సర్మెడి కుంరం జనార్ధన్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక రాజు కోడప జంగు బాబు కోడప జయరాం దండారి సభ్యులు పాల్గొన్నారు

## సీజేఐ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**దండేపల్లి, అక్టోబర్ 17ప్రజాజ్యోతి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం దండేపెల్లి మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దాడి యత్నాన్ని నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్వో దేశపాండేకి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షుడు మంతెన నవీన్ మాదిగ మాట్లాడుతూ సీజేఐ దళితుడయినందునే దాడి యత్నం జరిగిందని వెంటనే నిందితుడని అరెస్టు చేసి శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపెల్లి బాపన్న మాదిగ, కొల్లూరి సతీష్ మాదిగ, జిల్లపెల్లి వినయ్ రాజ్ మాదిగ మంతెన నిశాంత్ మాదిగ, కొంగల ప్రవీణ్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు మరో శుభవార్త

**మంచిర్యాల ,17,అక్టోబర్ (పజజ్యోతి ):** దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురును తెలియజేసింది. దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం తెలిపారు. అలాగే ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలను కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని , దీపావళి బోనస్ కింద 400 కోట్ల లను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు తెలిపారు . ఈ మొత్తం సింగరేణి లోని 39 వేల 500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుందనారు .

**సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ**
**ఎన్.బలరామ్ దీపావళి శుభాకాంక్షలు ....**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 18 న (శనివారం) కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ కూడా తెలిపారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరుతూ , ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు వర్తించదని , భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుందన్నారు . అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారని, గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ కు పొందడానికి అర్హులని సిఎండి వివరించారు .



## సీపీఆర్ పై అవగాహన సదస్సు: డాక్టర్ ముస్తఫా

**జైపూర్,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** సీపీఆర్ వారోత్సవాల సందర్భంగా జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి హఠాత్తుగా గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు.డాక్టర్ ముస్తఫా నేతృత్వంలో 108 ఎమర్జెన్సీ సిబ్బందితో కలిసి సీపీఆర్ పద్ధతులను ప్రాక్టికల్‌గా చూపించారు.ఛాతీపై సరైన ఒత్తిడి,శ్వాస నింపే విధానం వంటి దశలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ప్రాథమిక జీవ రక్షణ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడగలరని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు ఇలాంటి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ఈకార్యక్రమంలో 108 సిబ్బంది లక్ష్మణ్,వైద్య శాఖ అధికారులు,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా గుసాడి దర్బార్ వేడుకలు


- కాకో ఆలయం వద్ద గిరిజన ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న గుస్సాడి నృత్యాలు



**దండేపల్లి, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరాన ఉన్న పద్మాల్ పురి కాకో ఆలయంలో శుక్రవారం దర్బార్ ను ఆదివాసులు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర నలుమూలల నుండే కాక చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి ఆదివాసులు తరలి వచ్చి కాకొ అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. దక్షిణ భారత దేశంలో ఏకైక ఆదివాసీ దేవాలయం గా ఉన్న ఈ ఆలయ ప్రాంగణంలో నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన గిరిజనులు తమసంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దర్బారులో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి తో పాటు పలువురు ఆదివాసి నాయకులు, పలుపార్టీల నాయకులు ఆదివాసులు పాల్గొని ఆలయంలో నెలకొన్న అసౌకర్యాలను పరిష్కరిస్తామని హామీ నిచ్చారు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పై మాకు నమ్మకం ఉంది ఆలయ అభివృద్ధికి సహకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నాకు న్యాయం చేస్తారా సమాచారం ఇస్తారా!అవమానిస్తారా



**ఆసిఫాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** న్యాయం చేయండని కావాల్సిన సమాచారాన్ని ఇవ్వాలని పోతే బాధితులకు సరైన న్యాయం జరగడం లేదని, సమాచారం అసంపూర్తిగా ఇస్తున్నారని బాధితులు మీడియా ముందుకు వస్తున్నారు. ఉన్నతస్థాయిలో ఉన్న అధికారులే ఇష్టానుసారంగా అమర్యాదగా వ్యవహారిస్తూ అవమానిస్తున్నారని ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శ్రీనివాస్ మీడియా ముందుకు వచ్చారు. తనకు కావాల్సిన సమాచారం ఇవ్వకుండా అడ్డుకొని తనను అధికారి అవమానించరని ఆరోపించరారు. బాధితుడు దుర్గం శ్రీనివాస్ ఈ సందర్భంగా తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకొచ్చారు. కావాల్సిన సమాచారం కొరకు తేది:06.08.25 న రెబ్బెన ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోగా తేది:01.09.25న ఉద్యేశపూర్వకంగా అసంతృప్తికరంగా,పూర్తి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.తేదీ: 08.09.25 న ఆసిఫాబాద్ ఆర్డివో ఆఫీస్ లో ఆర్టిఐ సెక్షన్ 19(1) ప్రకారం అప్పీల్ చేయడం జరిగిందని తెలిపారు. తేది:15.10.25 రోజు న ఆర్డీవో ఆఫీస్ లో హియరింగ్ కు పిలిచారని హియరింగ్ లో తన సంభాషణ వివరించారు. అటెండర్ : నన్ను దుర్గం శ్రీనివాస్ లోపలికి పిలిచారు, వెళ్లి కూర్చున్నాను. ఆర్డివో ని సమస్య చెప్పు దుర్గం శ్రీనివాస్ అసంతృప్తి, పూర్తి సమాచారం ఇవ్వలేదు అన్నాను. ఆర్డివో : అంత కరెక్ట్ గానే ఇచ్చారు కదా! దుర్గం. శ్రీనివాస్ లేదు సార్ సమాచారం ఇవ్వలేదు...నేను అడిగిన పాయింట్స్ ప్రకారం అటెండన్స్ రిజిస్టర్ జిరాక్స్ కాపీస్ ఇవ్వలేదు, రేషన్ కార్డ్ జిరాక్స్ ఇవ్వలేదు, హియరింగ్ తేది ఇవ్వలేదు మరియు కిష్టాపూర్ గ్రామంలో జరిగిన రెవిన్యూ సధస్సులో మా దరఖాస్తు తీసుకోలేదు ఎందుకు మా మీద కక్ష ఆర్డివో : మేము అప్లికేషన్స్ తీసుకోకుండా ఉండము, ఒక వేళ మీ మీద కక్ష ఉంటే మీ దరఖాస్తును ఉధ్యేశ పూర్వకంగా రిజెక్ట్ చేస్తాము అన్నారు. ఇలా సంభాషణ జరిగిన తరువాత రెబ్బెన డిటి (పిఐవో) మరియు ఆర్డివో వాళ్ళ ఆఫీస్ విషయాలు మాట్లాడారు..పిఐవో ని, ఆర్డివో ఒక్క మాట కూడా అడగలేదు ఎందుకు పూర్తి సమాచారం ఇవ్వలేదు అని,ఆర్డివో నన్ను పట్టించుకోలేదని వాపోయారు. చాలా సమయం వరకు కూర్చున్న...చివరగా(నేను) దుర్గం శ్రీనివాస్ ఇగ సమాచారం ఇప్పించారా? అని అడగగా ఆర్డివో: పిఐఓ మొత్తం సమాచారం ఇచ్చారు. ఇక ఇచ్చేది ఎం లేదు. దుర్గం శ్రీనివాస్: నేను కమిషన్ కి వెళ్తా ఆర్డిరో: దిక్కున్న చోట చెప్పుకో(ఇలా ఉన్నత అధికారి మాట్లాడం రాజ్యాంగానికి విరుద్ధం అని ఆందోళన వ్యక్తం పరిచారు. ఇలా ఆర్డివో సమాచారం ఇప్పించకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తనను అవమానపరచి, ఆర్టిఐ చట్టానికి తూట్లు పొడిచారని అసహనం వ్యక్తం చేశారని బాధితుడు దుర్గం శ్రీనివాస్ ఆరోపించారు. దుర్గం శ్రీనివాస్ కమిషన్ కి వెళ్తా అనగా ఆర్డీఓ దిక్కున్న చోట చెప్పుకో అన్నారని తెలిపారు. ఇలా ఓ ఉన్నత అధికారి మాట్లాడం తగునా అంటూ ప్రశ్నించారు...!?ఇలాంటి నిర్లక్ష్యం ఆర్డివో మీద కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గం శ్రీనివాస్ మండిపడ్డారు.తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రత్యేక కథనంతో మీ ప్రజాజ్యోతిలో బాధిత వ్యక్తి శ్రీనివాస్ సమస్య!.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న జీఎం. రాధాక్రిష్ణ..

**మందమర్రి, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం పర్సనల్ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జీఎం రాధాకృష్ణ పాల్గొన్నారు. సమావేశంలో ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా హెల్త్ కార్డుల వివరాలు, ఉద్యోగుల గైర్హాజరు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీఎం రాధాక్రిష్ణ మాట్లాడుతు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగరాదని, జీరో పెండెన్సీ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్.ఇ ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఏరియాలోని అన్ని గనుల డిపార్ట్మెంట్ల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు పద్మశాలి సంఘం సంపూర్ణ మద్దతు

**మంచిర్యాల ,17,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం లో నేడు జరిగే రాష్ట్ర బీసీ సంఘాల జాక్ ఇచ్చిన తెలంగాణ బీసీ ల బంద్ కు పద్మశాలి సంఘం స్వచ్ఛంద సేవా సంస్థ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హై కోర్టు మరియు సుప్రీం కోర్టు లో కూడా జీవో 9 ని కొట్టివేయడం చాన బాధాకర విషయమన్నారు. ఆ దేశం లో రాష్ట్రంలో మెజారిటీ ప్రజలకు న్యాయం అందించాల్సిన న్యాయ స్థానాలు గుప్పెడు మంది అగ్రవర్ణాలకు అనుకూలంగా న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వడం ఆక్షేపణీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సమావేశం డిమాండ్ చేశారు . బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే స్థానిక



సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .నేటి రాష్ట్ర బీసీ బంద్ లో పద్మశాలీయులు , అన్ని వర్గాల బీసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బంద్ ను జయప్రదం చేయాలని కోరారు .ఈ సమావేశం లో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , అడిచర్ల రాజేశం , బొద్దున బాపురావు , చిప్ప రామస్వామి , వేముల అశోక్ , మామిడాల సత్యనారాయణ , దేవులపల్లి రామస్వామి , ఎం రామదాస్ , పరిష శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బందు పిలుపును జయప్రదం చెయ్యాలి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** రామకృష్ణపూర్ పట్టణంలో సీపీఐ పార్టీ కార్యాలయం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోర్టు స్టేను రద్దు చేసి జనాభా ప్రతి పాదికన రిజర్వేషన్స్ ఇవ్వాలని కోరారు.తెలంగాణ బీసీ ఐక్యవేదిక ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపును జయప్రదం చేయాలని ఈ బందులో వర్తక సంఘం, కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. అన్ని పార్టీలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ పార్లమెంటుకు పంపకపోవడం బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అనీ చెప్పారు. ఇప్పటికైన తెలంగాణ ప్రాంత బీజేపీ ప్రజా ప్రతినిధులు కేంద్ర



ప్రభుత్వంతో మాట్లాడాలని బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీరాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌలు, మామిడి గోపి, కాదండీ సాంబయ్య, ఎగుడ మొండి, బోయపోతుల కొమురయ్య, కుక్క దేవానంద్, మారపెల్లి రవి, తోకల రాజన్న, కరుకురు రాయలింగు, పోట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బిసి రిజర్వేషన్లను రద్దుచేసే కుట్రలు చేయడం హేయమైన చర్య.

**వాంకిడి అక్టోబర్17(ప్రజాజ్యోతి ):** దురహంకారఅగ్ర -కుల పక్షపాతి బిజెపి బిసి రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని దానిని వ్యతిరేకిస్తూ బిసి సంఘాలు ఈనెల 18న ఇచ్చిన బిసి బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్లపై వేసిన మండల్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించిందని బిసి గుర్తింపును తిరస్కరించడం మరియు కుల ఆధారిత రిజర్వేషన్లను వ్యతిరేకించడం సంఘ్ పరివార్ ఆదేశాలను బిజెపి తూ. చా తప్పకుండా పాటిస్తుందని. అందుకే తెలంగాణలో బిసి రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని. ఆర్ ఎస్ ఎస్ బిజెపిల చరిత్ర ఎల్లప్పుడూ అణగారిన దళితులు. మరియు వెనుకబడిన ప్రజలకు వ్యతిరేకంగా ఉందని. అందుకే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకిస్తుందని బీసీలకు 42% రిజర్వేషన్లపై ఆర్డినెన్సు ను గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవో తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకరమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి. రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని బీసీలకు న్యాయం జరగాలని ఈనెల 18న బీసీ జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని. సిపిఐ శ్రేణులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ

**నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రూ. 5లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, భూపతి రెడ్డి, ఒడిసెల అర్జున్, జుట్టు దినేష్, లింగ గౌడ్, నరేష్, ప్రసాద్, సాత్విక్ తో పాటు పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 16 ,( ప్రజాజ్యోతి ):** బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బిఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్య పోరాటం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాజోతి):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాదిగహక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకె ప్రభాకర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని 18న జరగనున్న బీసీ%-%జాక్ రాష్ట్ర బంద్‌కు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలో బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి వర్గం ఐక్యంగా పోరాడాలని సుంకె ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ 42% రిజర్వేషన్ల పరిరక్షణ అనేది కేవలం బీసీల సమస్య కాదు, ఇది సామాజిక న్యాయానికి సంబంధించిన పోరాటం అని రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి వర్గం ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని రిజర్వేషన్లను కాపాడుకోవడానికి చట్టపరమైన, న్యాయపరమైన వ్యూహంతో పాటు సమాజ ఐక్యత అత్యంత అవసరం అని అన్నారు. ప్రభుత్వం బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో సరైన న్యాయపరమైన వ్యూహం సిద్ధం చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 243%టీ% ప్రకారం, సరైన జనాభా లెక్కలు, సామాజిక%-%ఆర్థిక అధ్యయనం ఆధారంగా చట్టబద్ధంగా రిజర్వేషన్లు పెంచుకోవచ్చని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు సామాజిక న్యాయానికి విరుద్ధం. ఉద్యమాన్ని విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని సుంకె ప్రభాకర్ అన్నారు.

# ఆదివాసుల సంక్షేమంపై ప్రభు త్వం ప్రత్యేక దృష్టి



**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదివాసుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారి స్తుందని ఉట్నూర్ సమగ్ర గిరిజ న అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధి కారి ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ పరిధిలోని దంతనపల్లి గ్రామంలో కొలాం గుడలో ఏర్పాటు చేసిన కొము రం సూరు 28వ వర్ధంతి సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమానికి హాజరై సూరు విగ్రహా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్, ఉద్య మంలో కొమురం భీమ్ తో కలి సి పోరాడిన వీర యోధుడు కొమురం సూరు అని, మహనీ యుల చరిత్రను భావితరాలకు అందించాలని సూచించారు. ఆదివాసుల సంక్షేమం కోసం ప్ర భుత్వం అనేక చర్యలు చేపడు తుందని తెలిపారు. ఇంద్రవెల్లి లో 3 రోజుల శిశువు మృతి చెందడం బాధాకరమని, ఆసు పత్రిలో కొలం, గోండు ఆశా కా ర్యకర్తలను నియమించడం జ రిగిందని, వీరు తమ పరిధిలో ని ప్రతి గ్రామానికి వెళ్లి రక్తహీన తతో బాధపడుతున్న చిన్నారు లు, గర్భిణులకు సకాలంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారం పై వివరిస్తారని తెలిపారు. ఆ సుపత్రికి వచ్చే ప్రజలకు కావల సిన వైద్య సేవలను అందించ డం జరుగుతుందని, ఆదివాసి మహిళలు, కొలాం మహిళల లో రక్తహీనత సమస్యను అధి గమించేందుకు రాగి లడ్డు అం దించడం జరుగుతుందని తెలి పారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో 20 వేల మంది బాలికలు విద్య అభ్యసి స్తున్నారని, గత సంవ త్సరం విద్యార్థినులకు హిమో గ్లోబిన్ పరీక్ష చేయగా 4 గ్రాముల నుండి 8 గ్రాముల వరకు ఉంటుందని, 4 నెలలు పోషణ్ మిత్ర ద్వారా ఆదివాసి ఆహార మైన ఇప్పపువ్వు లడ్డు, మొ రింగా రాగి జావా అందించ డంతో పాటు ఆకుకూరలు అందించడం ద్వారా విద్యార్థి నులలో హిమోగ్లోబిన్ శాతాన్ని 10 గ్రాములకు పెంపొందించ డం జరిగిందని తెలిపారు. గ్రా మాలలో సదస్సులు నిర్వహిం చి ప్రధానమంత్రి జన్ మన్ పథ కం ద్వారా సిరికొండలో ఇస్తారా కుల మిషన్, దంతనపల్లిలో దాల్ మిల్ తొందరగా ప్రారంభించి మంచి ఆదాయాన్ని పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

## రైతులు పండించిన సోయాబిన్, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలి



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 17 అక్టోబర్ :** ఇచ్చోడా మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కు బజార్హత్నూర్ మండలంలోని ఆయా గ్రామాల రైతులు పండించిన పంటను, సోయాబిన్ మరియు మొక్కజొన్న పంటని అతి త్వరలో కొనుగోలు చేపట్టే విధంగా నాఫెడ్, మరియు మార్కుఫెడ్ అధికారులు చొరవా చూపలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. గత ఆగస్టు,సెప్టెంబర్ నెలలో కురిసిన అతి భారీ వర్షాలకు అతి తీవ్రంగా వివిధ రకాలైన పత్తి, సోయాబిన్ మొక్కజొన్న, పంటలు నష్టపోయిన సందర్భం కనిపిస్తా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయినా ప్రతి ఒక ఎకరాకి పదివేల రూపాయలు ఇస్తానని హామీచ్చారు కాని ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు పంట నష్టపరిహారం ఇచ్చిన దాకలాలు కనిపించడం లేదని అన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటలకి రెట్టింపు పెట్టుబడి పెట్టిన, పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు పండించిన పంటంతయు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. సోయాబిన్ పంటని మద్దతు ధర 5328 రూపాయలుంటే ఇదే పంటని ప్రైవేట్ మార్కెట్ వ్యాపారస్తులు ఒక క్వింటాల్ కి 4100 రూపాయలకి కొనుగోలు చేసి రైతులను పీడించుక తింటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలని అతి త్వరలో కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న వివిధ రకాలైన పంటలను పండించిన రైతులు ఠాగూర్ రవీందర్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# బాబాసాగర్ ప్రైమరీ హాస్పిటల్ లో గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ఏల చేయాలో

**సిర్పూర్ (టి): అక్టోబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని చింతలమానేపల్లి మండలం బాబాపూర్ ప్రభుత్వ ప్రైమరీ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ టీం లతో గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేసే విధా నంపై ఆస్పత్రి స్టాఫ్, ఏఎన్ఎం సిబ్బందికి 108 సిబ్బంది నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేయడంపై ఆస్పత్రి స్టాఫ్ కు ఏటీఎంలకు సిబ్బందికి అవగాహన కల్పించిన 108 టీం సభ్యులు,మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ టీం సభ్యులతో హాస్పిటల్ స్టాఫ్ కి డెమో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి సిపిఆర్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా ఎ టువంటి అత్యవసర సేవల కొరకైన108 కి కాల్ చేయాలని మండల ప్రజలకు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్,మెడికల్ టెక్నీషియన్ ఎల్కటూరి సాగర్, శ్రీను పైలెట్ సునీల్, నరేష్ హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల మేరకు హడ్కుల్లి హెల్త్ సెంటర్

**సిర్పూర్ (టి): అక్టోబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రం లోని హుడ్ కుల్లి గ్రామంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల గుండెపోటు వచ్చినప్పుడు అత్య వసరంగా సిపిఆర్ చేయడంపై 108 టీమ్ చే ప్రైమరీ హెల్త్ సెంటర్ లో హెల్త్ ఎడిటర్లు శరణ్య, పద్మావతి, ప్రైమరీ హెల్త్ సెంటర్ స్టాఫ్ కృష్ణ,రాజలింగు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు, ప్రజలకు అవగా హన కల్పించారు. అనంతరం సిర్పూర్ టీ 108 అంబులెన్స్ టీం సభ్యులు మాట్లాడుతూ! గుండె పోటు వచ్చినప్పుడు ఏ విధంగా సిపిఆర్ చేయాలో డెమో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంతో అత్యవసర పరిస్థితిలో గుండెపోటు వచ్చిన వారికి సిపిఆర్ చేస్తే బ్రతికే అవకాశాలు ఉంటాయని, టిపిఆర్ చేయడంతో కొందరి ప్రాణాలను రక్షించ వచ్చని అన్నారు. ఈ కార్య క్రమంలో హెల్త్ స్టాఫ్ సిబ్బందికి అవగాహన కల్పించామని 108 సిబ్బంది తెలిపారు. అదేవిధంగా ఎటువంటి అత్యవసర సేవల కొరకైన108 కి కాల్ చేయాలని మండల ప్రజలకు కూడా తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్,మెడికల్ టెక్నీషియన్ అజయ్ కుమార్,పైలెట్ చిరంజీవి హాస్పిటల్ సూపరిండెంట్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల సలహా మేరకే మందు లను, టాబ్లెట్లను వాడాలి



**ఇచ్చోడ, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** మారుమూల ఆదివాసి గ్రామా లలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలనే సద్దు దేశంతో జిల్లా పోలీసు యం త్రాంగం తరపున ఇచ్చోడ మం డలం మారుమూల మేడిగూడ గ్రామం లో ఆదిలాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రులు శ్రీకృష్ణ హాస్పిటల్, క్రోమ్ ఆస్పత్రి, హర్ష క్లినిక్, సాయిరాం ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబి రాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ ప్రారంభించారు. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాల న డుమ స్వాగతం పలికి ఘణం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబి రాన్ని జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తో, వైద్య బృందం తో కలిసి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ము ఖ్యంగా ఈ వైద్య శిబిరం లో జనరల్ మెడిసిన్, ఆప్తమాల జీ, గైనకాలజీ, డెర్మటాలజీ, డెంటల్, పీడియాట్రిషన్, ఆర్థో పెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే వైద్య చికిత్సలను అందజేశారు. ఈ వైద్య శిబిరం లో ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామము, పరిసర గ్రా మాల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం లో పాల్గొని వైద్య చికి త్సలను పొందారు. ముఖ్యంగా మేడిగూడ గ్రామం లో బాలికల హాస్టల్ విద్యార్థులు కంటి పరీ క్షలను ఉచితంగా నిర్వహించు కున్నారు. ప్రజలకు నిర్వహిం చిన కంటి పరీక్షలలో దాదాపు 25 మందికి శస్త్ర చికిత్స అవ సరం కాగా వారికి ఉచితంగా స్థానిక హాస్పిటల్ లో శస్త్రచికిత్సలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన త ర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూ చించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమ స్యలు సంభవిస్తాయని తెలి పారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదని అన్నారు. అదే విధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభు త్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని, బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మం దులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఆదివాసీ లు గంజాయి కి దూరంగా ఉం డాలని, గంజాయిని పండించ డం, వాడటం, వ్యాపారం చే యడం వల్ల సమాజం నష్టపో తుందని, దానికి బానిస ఆయి న కుటుంబాలు రోడ్డున పడ తాయని తెలియజేశారు. ము ఖ్యంగా యువత రోడ్డు ప్రమా దాలు జరగకుండా సరైన వయ స్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపా లని, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కారణ మై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే స మయంలో రోడ్డు నియమాల ను సక్రమంగా పాటిస్తూ హె ల్మెట్ ధరించాలని సూచించా రు. యువత సైబర్ క్రైమ్ బారి న పడకుండా ఉండాలని, ప్రస్తు త సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్ర జలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లై న్ లో జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సంద ర్భంలో అవగాహన ప్రతి ఒక్క రికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎ లాంటి అత్యవసర సమయం లోనైనా డయల్ హండ్రెడ్ సం ప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవ ధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్క రిం చే దిశగా కృషి చేస్తుందని తెలి పారు. అదేవిధంగా మైనర్ డ్రై వింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వా త వారికి లైసెన్స్ మేళాను కూ డా ఏర్పాటు చేయడం జరిగిం దని, అర్హత ఉన్న వారు ప్రభు త్వ విధివిధానాల ప్రకారం లైసె న్స్ మేళాను సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐ వి పురుషోత్తం, డాక్టర్లు ఆడే క్రాంతి, రజిత క్రాంతి, సా యికిరణ్, రాహుల్ పుష్కర్, సాయిరాం, మహేష్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెం చాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య సలహాదారుడు శాంత రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి: డా. భీంరావు



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 17 అక్టోబర్ :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో జెడ్పి ఎస్ఎస్ పాఠశాలలో డాక్టర్ భీంరావు ఆధ్వర్యంలో, 108 సిబ్బందితో సి పి ఆర్ కార్డియో పల్మనరి రీసక్సియేషన్ సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ భీంరావు 108 ఈఎంటి సతీష్ అన్నారు, మండల కేంద్రంలో జెడ్పి ఎస్ఎస్ పాఠశాలలో సి పి ఆర్ కార్డియో పల్మనరి రీసక్సియేషన్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భీంరావు మాట్లాడుతూ.. ఇటీవల సమాజంలో గుండె పోటు మరణాలు ఎక్కువయ్యాయని అన్నారు. అవి వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయన్నారు. చాలావరకు శారీరక మానసిక ఒత్తిడిల కారణంగా గుండెపోటు బాధితులు పెరుగుతున్నారన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారు కావచ్చు బయట ఎక్కడైనా కావచ్చు గుండెపోటుతో అపస్మారక స్థితికి వచ్చిన వారికి సిపిఆర్ చేసి మెడికల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందానికి సమాచారం ఇచ్చినచో తిరిగి ప్రాణాలు రక్షించవచ్చు అని విద్యార్థుల ముందు డెమో చేసి చూపించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్ కిషన్, ప్రధానోపాధ్యాయులు భూమన్న, ఉపాధ్యాయులు జి.రమేష్, భగత్, బాపూరావు, శ్రీనివాస్, 108 సిబ్బంది, పైలట్ నవీన్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి బంద్ ను విజయవంతం చేయండి

**కుంటాల, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):** బిసి జెఏసి ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంలో కుంటాల మండల కేంద్రంలో బీసీ నాయకులు మరియు వివిధ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి రేపు తలపెట్టిన బందును కులాలకు పార్టీలకు మతాలకు అతీతంగా విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది, జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీసుకెళ్తామని హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు పడకంటి దత్తాత్రి, దోనికెని వెంకటేష్, జక్కుల గజేందర్, శరత్ గౌడ్, నాలం మహేందర్, కుబీరే రాజన్న, సుదర్శన్ పటేల్, చిన్నోళ్ల రవి, ఆరోజు ప్రశాంత్, మెల్ల సాయి, ఆష్టం సాయి, రమణ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఘణంగా దండారి ఉ త్సవాలు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదివాసి గిరిజన గ్రామాల్లో దండారి ఉత్సవాలు ఘణంగా జరుగుతున్నాయి. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి బిం బించే విధంగా దండారి ఉత్స వాలు ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయ బద్దంగా జరుగు తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని గౌరా పూర్ గ్రామంలో దండారీ ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నా రు. ఈ కార్యక్రమానికి ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో పాటు ఏఎస్పీ కాజల్ సింగ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. గుస్సాడీలు, మహిళ లతో కలసి సంప్రదాయ నృ త్యాలు చేశారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొ ప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. యువతి,యువకులు ఉన్నత విద్యను చదువుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రా మస్తులు, మహిళలు తదితరు లు పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా మాన్కాపూ ర్ దండారి ఉత్సవాల్లో పాల్గొ ని సందడి చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో నిర్వ హించిన దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని గిరిజన సంప్రదాయ గుస్సాడి నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ గిరిజ నుల సాంప్రదాయాలు మన సమాజానికి అద్దం పట్టేవని, ఇలాంటి దండారి గుస్సాడి ఉత్సవాలు ఐక్యత, సాంస్కృ తిక వారసత్వాన్ని కాపాడటంలో కీలకం అని అన్నారు, ఈ సందర్బంగా ఏఎస్పీ కాజల్ సిం గ్ గిరిజన మహిళలతో కలసి ఎంతో ఉత్సాహంతో నృత్యం చేయడంపై గిరిజన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా గ్రామ పటేల్,సార్మేడీలు కలిసి ఎస్పీ అఖిల్ మహా జన్, ఏఎస్పీ కాజల్ సింగ్ ని శా లువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్, గ్రామ పటేల్లు, సార్మేడీలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఇళ్లు లేని పేద ప్రజ ల కు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇళ్లు నాణ్యత తో పాటు వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలం గుండాల గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి నిర్మాణ దశను ప్ర త్యక్షంగా పరిశీలించి, కూలీలు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లా డారు. ఇళ్ల నిర్మాణం నాణ్యత తో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. అర్హులైన ప్రతి కు టుంబానికి ప్రభుత్వం కల్పిస్తు న్న గృహాలు సకాలంలో అందే లా చర్యలు తీసుకోవాలని సూ చించారు. ప్రభుత్వం గృహ ని ర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిం చిందని, ప్రతి లబ్ధిదారుడు స్వంత గృహం కలగటం ప్రభు త్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరి పాలనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలనీ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి, బేస్‌మెంట్ ని ర్మాణం, పైకప్పు పనుల పురో గతిని ఆయన పరిశీలించారు. ఇంకా పూర్తికాని ఇళ్లు తక్షణమే పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఆ దేశించారు.ఈ సందర్శనలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధి కారులు, స్థానిక ప్రజా ప్రతిని ధులు, గ్రామస్తులు పాల్గొన్నా రు.

# నార్నూర్ పిహెచ్ సి లో టెలి మెడిసిన్ పని తీరును పరిశీ లించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** నార్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో శ్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యం లో అమలులో ఉన్న టెలి మెడి సిన్ కార్యక్రమం పనితీరును జి ల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవా రం పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమై న వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో టెలి మెడి సిన్ సదుపాయం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నా రు. పెద్ద నగరాలకు వెళ్లకుండా నే రోగులు స్థానిక ఆరోగ్య కేం ద్రాల ద్వారానే నిపుణుల వైద్య సలహా, చికిత్స పొందే అవకా శం కలుగుతోందని తెలిపారు. అనంతరం నార్నూర్ మండల పరిధిలోని 25 మంది టిబి రో గులకు వచ్చే ఆరు నెలల పా టు ఆహార బాస్కెట్లు అందజే యడానికి శ్వశోధన్ ట్రస్ట్ ముం దుకు వచ్చింది. సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమా న్ని చేపట్టినందుకు కలెక్టర్ రా జర్షి షా ట్రస్ట్ ప్రతినిధులను అ భినందించి నిక్షయ మిత్ర సర్టిఫి కేట్లు



అందజేశారు. టిబి రోగు లకు ఆహార బాస్కెట్లు అందజే సిన జాధవ్ సుదర్శన్ కు కలెక్ట ర్ నిక్షయ మిత్ర సర్టిఫికేట్ అం దజేశారు. టిబి నిర్మూలనలో సామాజిక సంస్థలు, సేవాభా వం కలిగిన వ్యక్తులు ముందు కు రావాలని కలెక్టర్ కోరారు.

# అస్పిరేషనల్ బ్లాకులో భాగం గా ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ కార్యక్రమం పర్యవేక్షణ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అస్పి రేషనల్ బ్లాక్ పరిధిలో అమల వుతున్న ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ అమలు తీరు ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్ర వారం పర్యవేక్షించారు.ఈ సం దర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వా రు నేర్చుకుంటున్న ఇంగ్లీష్ పా ఠాలను అడిగి తెలుసుకున్నా రు. విద్యార్థులు స్టోరీస్, పోయె మ్స్, టూ లెటర్ వర్డ్స్, త్రీ లెట ర్ వర్డ్స్, ఫోర్ లెటర్ వర్డ్స్ వం టి పదాలు చదవడం, రాయ డం ప్రదర్శించారు. ఈ కార్యక్ర మం వలన తాము ఇంగ్లీష్ నే ర్చుకోవడంలో మంచి అభివృ ద్ధి సాధిస్తున్నామని విద్యార్థు లు తెలిపారు. ఇంగ్లీష్ భాష ఇప్పుడు ప్రతి విద్యార్థికి అత్య వసరమని కలెక్టర్ పేర్కొన్నా రు. విద్యార్థులు ప్రతిరోజూ క్ర మశిక్షణతో చదవడం, రాయ డం అలవాటు చేసుకోవాలని, ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక అవకాశా లు లభిస్తాయి అని, విద్యార్థు లను ప్రోత్సహించారు. విద్యా ర్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని



పెంచేందుకు రూపొందించిన ప్ర త్యేక పుస్తకంలోని వర్క్ షీట్స్ ను ప్రతిరోజు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థుల కు సూచించారు. ఈ సందర్భం గా గుణాత్మక విద్య కోఆర్డినేట ర్ అజయ్ ఈ కార్యక్రమం అ మలు విధానాన్ని, ఇప్పటి వర కు సాధించిన ఫలితాలను వివ రించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ అనిత, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ తిరు ప తి, తదితరులు పాల్గొన్నారు.


# బీసీ జెఏసి బంద్ కు ఎమ్మార్పీ ఎస్ సంపూర్ణ మద్దతు

ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ లు కు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బి సి జెఏసి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ పిలు పుకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఎమ్మా ర్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56% కలిగిన బీసీల న్యాయ మైన,ధర్మమైన పోరాటం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ తో నేడు తలపెట్టిన బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తె లుపుతూ భాగస్వామ్యంతో బంద్ లో అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ శ్రేణులు, కార్యకర్తలు దళిత ఉద్యమకారులు అన్ని గ్రామ, మండల, జిల్లా కేంద్రాల లో బిసి నేతలతో మమేకమై బంద్ విజయవంతం కోసం అందరూ భాగస్వామ్యం కా వాలని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు.

# అడెల్లి గ్రామానికి చేరుకున్న మహా పోచమ్మ నూతన విగ్రహం



**సారంగాపూర్ అక్టోబర్ 17 అక్టోబర్ (ప్రజాజోతి):** తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం నందు అమ్మవారి విగ్రహాన్ని చేయించడం జరిగిందని అక్కడ నుండి నిన్న ఉదయం అడెల్లి గ్రామానికి శ్రీ మహా పోచమ్మ, సప్తమాతృకలు ఇతర విగ్రహాలన్నింటినీ కలిపి ఊరి పొలిమేర నుండి భాజా భజంత్రీలు, డప్పు వాయిద్యాలు మధ్య మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. స్థానిక గ్రామంలో ఒక రేకుల షెడ్డులో ఉంచి పండితులు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, కార్యనిర్వాహణాధికారి బి. రమేష్, ధర్మకర్తల మండలి సభ్యులువివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొనాల, బోథ్ మండలవాసులు బంద్ కు సహకరించండి.

-మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రోజు బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు సొనాల, బోథ్ మండలం వాసులు సహకరించగలరని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఆదేశానుసారం బంద్ కు పిలుపు ఇచ్చారని బోథ్, సోనాల, మండలాల వ్యాపార ,వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు యాజమాన్యాలు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.



# నార్నూర్ లో ట్రైబల్ మ్యూజి యం లైబ్రరీ పనులను వేగవం తంగా పూర్తి చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నా ర్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ట్రైబల్ మ్యూజియం లైబ్రరీ పనులను నాణ్యతతో పాటు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఆదేశించారు. నార్నూర్ ఎంపీడీవో కార్యాల య సమీపంలో గిరిజన సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం లో ఉన్న ట్రైబల్ మ్యూజి యం, లైబ్రరీ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ ప నుల పురోగతిని సమీక్షించి, ప నులను నాణ్యతతో పాటు వే గవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం భవనం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే విధం గా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణం లో స్థానిక శిల్ప కళా వైభవాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయాల ని, పర్యాటకులను ఆకర్షించే లా మ్యూజియం నిర్మాణం ఉం డాలని తెలిపారు. లైబ్రరీలో గి రిజన చరిత్ర, సాహిత్యం, భా షలపై ప్రత్యేక విభాగాలు ఏ ర్పాటు చేయాలని కలెక్టర్ సూ చించారు. లైబ్రరీ ద్వారా విద్యా ర్థులు, పరిశోధకులకు ఉపయో గపడే వనరులను సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. నిర్మాణ పనుల్లో ఎటు వంటి నిర్లక్ష్యం చోటుచేసుకో కుండా ప్రతిరోజు పనుల ప్రగ తిని పర్యవేక్షించాలని, పనుల నాణ్యత పై పర్యవేక్షణ చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జి ల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డిఓ) రవీందర్, ఎంపీడీ వో, ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధు లు పాల్గొన్నారు.

# ఆదివాసి సంప్రదాయాలు మన గర్వ కారణాలు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి) :** ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు మన గర్వ కా రణాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొని యాడా రు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా నా ర్నూర్ మండలంలోని గుండా ల గ్రామంలో గ్రామస్థులతో స మా వేశమయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన ఆదివాసి సంస్కృతి, సం ప్ర దాయాలు మన గర్వకారణా లని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు శ్ర ద్ధ వహించాలని సూచిస్తూ, పి ల్లలు చదువుతో పాటు మన భాషను కూడా నేర్చుకోవాల న్నారు. ఆరోగ్యం పై అప్రమ త్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, అనారోగ్య సమయం లో ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని, ఉ చితంగా మంచి వైద్యం అందు బాటులో ఉందని తెలిపారు.ప్రభుత్వ పథకాలు అర్హులంద రికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపా రు. అనంతరం గ్రామస్తులు క లెక్టర్ ను శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో డీ ఆ ర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, గ్రామస్థులు పా ల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడి కోసం శ్రేణుల అభిప్రాయ సేకరణ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** డీసీసీ అధ్యక్షుల నియామక ప్ర క్రియలో భాగంగా కర్ణాటక రా ష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ ఆ దిలాబాద్ జిల్లాలో పర్యటిస్తు న్నారు. శుక్రవారం పట్టణంలో ని గాయత్రి గార్డెన్ లో మరో మారు కాంగ్రెస్ నాయకులు కా ర్యకర్తలతో భేటీ అయ్యారు. డీ సీసీ అధ్యక్షుల నియామకం గురించి వారందరితో మాట్లాడి న అనంతరం ఒక్కొక్కరివిగా అభిప్రాయాలు తీసుకున్నారు. అధ్యక్ష పదవి కోసం వచ్చిన దరఖాస్తులతోపాటు పార్టీ శ్రేణుల అభిప్రాయలు సైతం సేకరించి అధిష్టానానికి అందచేయనున్న ట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తో పాటు జిల్లాలోని కాంగ్రె స్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని క లిసి అంతర్రాష్ట్ర జాతీయ రహ దారుల పై చర్చించిన ఎంపీ జి. నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు జి.నగేష్ శుక్రవారం ఢిల్లీలో కేంద్ర రోడ్ల భవనాల శాఖ మం త్రి నితిన్ గడ్కరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా ఆదిలాబాద్ -కిన్వట్ కు అనుసంధానించే అంతర్ రాష్ట్ర రోడ్ల విషయం చర్చించా రు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి కిన్వట్ వరకు లింగి -కు చులాపూర్ మీదుగా ఎప్పటి నుంచో అంతర్ రాష్ట్ర రోడ్డు ఉంది. అట్లాగే ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలోని నిర్మల్ నుంచి బోథ్ మీదుగా కిన్వట్ వరకు అ క్కడి నుంచి మహోర్ దత్ త్రే యుడు, పరశురాముడు, అన సూయ మాత, రేణుక ఎల్లమ్మ కొలువు దీరిన పుణ్య క్షేత్రం వ రకు నిజాంకాలం నుంచి రోడ్డు సౌకర్యం తో పాటు హైదరాబా ద్ నుంచి మహోర్ వరకు ప్ర త్యేకంగా బస్సు సౌకర్యం ఉం డేది.





# అంగరంగ వైభవంగా సుర్జాపూర్ లో లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ రథోత్సవం

▭ వేలాదిగా భక్తజనం రథాన్ని లాగిన వైనం

**ఖానాపూర్ అక్టోబర్ 8( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామాల్లో స్వయంభూగా వెలసినశ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి రథోత్సవం జాతర కార్యక్రమం విజయవంతంగా జరిగింది ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు చక్రపాణి నరసింహ్ మూర్తి ఆలయ అర్చకులు కోటపల్లిహనీష్ ఆచార్య నీతీశ్ ఆ చార్యుల ఆధ్వర్యంలో శేష హెూమం పూర్ణాహుతి చక్రతీర్థం బలిహరణ అభిషేకార్చనలు ఘనంగా నిర్వహించారు అర్ధరాత్రి మంగళవారం స్వామివారి రథోత్సవ సందర్భంగా వేలాది మంది భక్తులతో ఉత్సవ మూర్తిని రథంపై అలంకరించి గ్రామా పురవీధులుగా రతాన్ని వేలాది మంది భక్త ప్రజలు తాళ్లతో కట్టి లాగి ఊరేగింపు గా స్వామి వారి దర్శన భాగ్యాన్ని ప్రజలకు కల్పించారు దీంతో సుర్జాపూర్ గ్రామమంతా గోవింద నామ స్మరణతో దద్దరిల్లింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాథోడ్ రాము నాయక్ సభ్యులు బిక్కి కృష్ణ గాజుల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి ఆకుల రాజమణి వెంక గౌడ్ మాజీ ఎంపిటిసి జంగిలి సరిత శంకర్ గాజుల గంగన్న వెలమల శ్యామ్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం అయ్యేంతవరకు కృషి చేశారు భక్తులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఇతర రాష్ట్ర ల నుంచి తరలివచ్చి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు

# హైందవ ధర్మాన్ని కాపాడేది రాష్ట్రీయ స్వయంసేవ సంఘమే

▭ ఖానాపూర్‌లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు




**ఖానాపూర్ అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) :** హైందవ ధర్మాన్ని సంస్కృతిని సాంప్రదాయాన్ని దేశ సంరక్షణలో కాపాడే బాధ్యతను వంద సంవత్సరాల క్రితం ఆర్ఎస్ఎస్ తీసుకుందని వక్త రాజులవారు దిగంబర అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం ఆర్ఎస్ఎస్ శతాబ్ద ఉత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా వందలాది మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గన వేష లాటి ధరించి ఊరేగింపుగా వెళ్లి తమ దేశభక్తిని చాటుకున్నారు హిందూ సంరక్షణ కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం ధర్మబద్ధంగా నిర్వహిస్తున్న సమస్త ఒక ఆర్ఎస్ఎస్ అని అన్నారు కులాల మధ్య వ్యత్యాసం కాదని హిందూమతంలోని గుణాల మధ్యనే వ్యత్యాసాన్ని విశదీకరించాలని అన్నారు కులాలను వర్ణాలను లెక్కచేయకుండా దైవ స్వరూపుడైన శ్రీ రామచంద్రుడే కుల మతాల ప్రస్తావన లేకుండా శబరి ఎంగిలి పండ్లను భక్తితో స్వీకరించాలని నేటికీ సాంప్రసాదా య సిద్ధంగా జరుగుతున్న పెళ్లిళ్లలో కొత్త జంటలకు అరుంధతి నక్షత్రాన్ని చూపించి అరుంధతి యొక్క కులం మతం కాకుండా గుణాన్ని పొందాలన్న దృక్పథాన్ని కల్పించిన ఈ హైందవ ధర్మంలో కులాలని ముఖ్య ఆయుధాలుగా ఎంచుకొని హిందూ మతాన్ని దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు